# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్

ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 21 | అక్టోబరు, 2024 | పేజీలు :6


# రైతు వ్యతిరేక కాంగ్రెస్ వెంటనే గద్దె దిగాలి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః**రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గంగుల కమలాకర్ అధ్యక్షతన తెలంగాణ చౌక్‌లో నిరసన తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకంగా పనిచేస్తోందని మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వకుండా చెలగాటం ఆడుతోందన్నారు. గత ప్రభుత్వాన్నికి భిన్నంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. వెంటనే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్లహరిశంకర్, మాజీ ఎమ్మెల్యే నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ సివిల్ సప్లై కార్పోరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ కుమార్, బిఆర్ఆస్ కార్పోరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, బిఆర్ఎస్ కొత్తపల్లి మండల అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, ఇంచార్జిలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపికలో అయోమయం..?




**చైర్మన్ పదవి పై పలువురు నాయకుల ఆశలు..!**

**కాంగ్రెస్ లో వర్గాలు..కన్ఫ్యూజన్‌లో నాయకులు..**




**ప్రజాపక్షం/నిర్మల్/బైంసా** ః నిర్మల్ జిల్లాలోనే అత్యంత ప్రాదాన్యత గల మార్కెట్ బైంసా మార్కెట్ అని చెప్పాలి.నిత్యం బిజీగా ఉండే బైంసా మార్కెట్ కు కమిటీ చైర్మన్ నియమించాల్సి ఉంది.ఇప్పటికే జిల్లాలో రెండు నిర్మల్,సారంగాపూర్ కమిటీలు నియమించగా..బైంసా,ఖానాపూర్ పెండింగ్ లో ఉన్నాయి.ఇక్కడ కాంగ్రెస్ పార్టీలో వర్గాలుగా విడిపోయారు.మార్కెట్ కమిటీని ఆశించే వారిలో ముందు వరుసలో ఆనంద్ షిండే ఉండగా విఠల్ రెడ్డి వర్గం నుండి మరో ఒక్కరు ఉన్నట్టు తెలుస్తుంది.నేతల మధ్య వర్గ పోరును తగ్గించేదుకు రాష్ట్ర నాయకులు కూడా ప్రయత్నిస్తున్నారని తెలిసింది.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు,మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టి పెట్టుకొని మార్కెట్ కమిటీ చైర్మన్ ను ఎంపిక చేయాల్సి ఉంటుందని పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.స్థానిక మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కూడా కలిసి వస్తే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా విజయం సాధించే దిశగా ముందుకు వెళుతామని,వర్గ విభేదాలు విడిచి సీనియర్ నాయకులైన ఆనంద్ షిండే కు అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో బైంసా మార్కెట్ కమిటీ కీలకంగా మారనుంది.గ్రూప్ రాజకీయాలతో సతమతమవుతున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులకు తలనొప్పిగా మారిందని చెప్పాలి.ఓవైపు నారాయణ రావు పటేల్ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకుపోతున్న సందర్భం అలాగే మాజీ మంత్రి వేణుగోపాల చారి వర్గం కూడా మార్కెట్ కమిటీ రేసులో ఉన్నప్పటికీ అంతగా ప్రాధాన్యత కనబడడం లేదు.పార్టీ కోసం కట్టుబడి పని చేస్తున్న కార్యకర్తలకు అవకాశం కల్పిస్తామని హైదరాబాద్ లో మకాం వేసిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేప్పినట్లు తెలుస్తుంది.మార్కెట్ కమిటీ ఎవరి వరిస్తుందో కానీ అదృష్టవంతులేకావచ్చు.అధికారం ఒకరిదైతే అవకాశం మరొకరిదిగా మారింది.ఇలాంటి సమయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కీలకంగా వ్యవహరించవచ్చని పలువురు పార్టీల నాయకులు,చర్చించుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీలో ఆయా మండలాల లోని నాయకులు తమ పార్టీ కోసం పది సంవత్సరాలుగా ఎంతో కృషి చేస్తున్నామని,ఇప్పటికైనా తమను గుర్తించి పదవులను కట్టబెట్టాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.నాయకుల మధ్య విభేదాలు లేవని,నాయకులతోనే కాంగ్రెస్ పార్టీకి ముప్పు కొనసాగుతుందని కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పుకొస్తున్నారు.మరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని అలాంటి వ్యక్తిని బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నుకోవాలని పలువురు అంటున్నారు.

# సంస్కృతాంధ్ర కళాశాలకు పూర్వ వైభవం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**ప్రజాపక్షం/ధర్మపురి** ః జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ లక్ష్మి నృసింహ సంస్కృతాంధ్ర ఓరియంటల్ కళాశాలకు పూర్వ వైభవం తీసుకొద్దామని, దీని కోసం కళాశాల పూర్వ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో పునఃప్రారంభించుకున్న సంస్కృతాంధ్ర(నైట్ కాలేజి) కళాశాలకు ఔట్ సోర్సింగ్ ద్వారా నియామకమైన ఆరుగురు భోదనా సిబ్బందికి ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి పట్టణంలో 1966లో ప్రారంభించుకున్న సంస్కృతాంధ్ర కళాశాలలో చదువుకున్న విద్యార్థుల్లో సుమారు నాలుగు వేల మంది తెలుగు, సంస్కృతం అధ్యాపకులుగా, ఉపాధ్యాయులుగా జీవితంలో స్థిరపడ్డారని ఇంతటి ఘనత వహించిన ఈ కళాశాలను గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం కారణంగా మూసివేసే పరిస్థితి రాగా తమ ప్రభుత్వం ఏర్పడ్డాక తాను తీసుకున్న చొరవ కారణంగా మళ్లీ పునః ప్రారంభం జరుపుకున్నామని తెలిపారు. దీని కోసం కళాశాల భవన మరమ్మత్తులు ఇతరత్రా అవసరాలను ఏసిడిపి నిధుల నుండి రూ.లు 5లక్షలు అందించినట్లు చెప్పారు. గోదావరి నది నీటిని హైదరాబాద్ సిద్దిపేట ప్రాంతానికి తరలించారని, తీర ప్రాంతమైన ధర్మపురి ఇతర గ్రామాలకు సైతం అందించలేదని అడ్లూరి దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఓడినప్పటికిని 15ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజల అవసరాలపై తనకు సంపూర్ణ అవగాహన ఉందని, లక్ష్మి నృసింహస్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచిన తాను ఈ ఐదు ఏళ్ల కాలంలో శక్తి వంచన లేకుండా ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని లక్ష్మణ్ కుమార్ తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం ధర్మపురిలో 25ఎకరాల స్థలంలో సమీకృత వసతి గృహ సముదాయాన్ని ఏర్పాటు చేసుకోబోతున్నామని అడ్లూరి తెలిపారు. నైట్ కళాశాలలోని అధ్యాపకులు నాణ్యమైన విద్యా భోధన జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుముల లక్ష్మణ్, ఏఎంసి వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, డైరెక్టర్ రఫియోద్దిన్, ప్రసాద్, సిహెచ్. రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్, సెక్రటరీ రామకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఘనంగా సన్మానం

**ప్రజాపక్షం, నిజామాబాద్ ప్రతినిధి** ః కేసీఆర్ ఒక్కడే దీక్ష చేస్తే రాష్ట్రం రాలేదు. ఉద్యమకారుల వల్లనే తెలంగాణ వచ్చిందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గ్రూప్ 1 పరీక్షల విషయంలో బీఆర్ఎస్ నాయకులు కొంతమంది నాయకులు నా మీద కూడా వ్యాఖ్యలు చేయటం జరిగిందని మొట్టమొదటి నిరుద్యోగ సమస్యలపై కొట్లాడుతున్నది నేను మాత్రమేనన్నారు. జేపీసి చైర్మన్ గోపాలశర్మ, కన్వీనర్ గైని గంగారాం, అధికార ప్రతినిధి వి.ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు సన్మాన కార్యక్రమాన్ని నగరంలోని టిఎన్‌జిఓ భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించి మాట్లాడారు. ఉద్యమకారులందరిని ఒకచోటికి చేర్చి ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన నిజామాబాద్ జెపిసి వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కేసీఆర్ ఒక్కడే దీక్ష చేస్తే రాష్ట్రం వచ్చినట్లు వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. నిజామాబాద్‌లో సామాన్యమైన పోశెట్టి లాంటి వ్యక్తులు నిజామాబాద్ రాజకీయాలను మ లుపు తిప్పారని, అలాంటి ఎందరో ఉద్యమకారులకు కేసీఆర్ అన్యాయం చేశారన్నారు. నీళ్లు, నిధులు నియామకాల కోసం తెలంగాణ కావలని కోరితే కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ధి పొందిందని గుర్తు చేశారురేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి రాష్ట్ర సాధనలో ముందుండి జేఏసి నడిపించిన రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఎమ్మెల్సీ కోదండరాం మాత్రమేనన్నారు. ఎమ్మెల్సీ పదవీ ఇచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తర్వాత అంతటి త్యాగం చేసింది కోదండరామని ఆయనను సన్మానించుకోవడం గొప్ప విషయమన్నారు. సమావేశంలో నాయకులు గోపాల శర్మ, గంగారాం,ప్రభాకర్,ఎల్.భాస్కర్,డాక్టర్ మోహన్, నజీర్, ఆశ నారాయణ, మోహన్ పాల్గొన్నారు.



## ఎఎస్ఐగా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్



**ప్రజాపక్షం/రామగిరి:** కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లోహెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఎండి ఖలీల్ ఖాన్ ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. 1989లో పోలీస్ వృత్తి లో పదవిలో చేరారు. ఆయన కరీంనగర్ వన్ టౌన్ మంథని, ముత్తారం,జగిత్యాల,బసంత్‌నగర్,కొయ్యూరులలో కానిస్టేబుల్ గాపని చేశారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ గా మంథని, గోదావరిఖని లో కొనసాగారు. ప్రస్తుతం ఏఎస్ ఐ గా పదోన్నతి పొంది కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా పదోన్నతి పొందిన ఖలీల్ ఖాన్ కు సిపి స్టార్ పెట్టి అభినందించారు.

## గీత కార్మికుల వృత్తి రక్షణకు ఉద్యమించాలి

**ప్రజాపక్షం/కోటగిరి:**కల్లు గీత కార్మికుల వృత్తి రక్షణకై ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర గీత కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అంబాటి విఠల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీత కార్మిక సంఘం దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విఠల్ గౌడ్ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1957లో గీత కార్మికుల హక్కుల సాధనకై తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ ధర్మ బిక్షం వరంగల్ జిల్లా గార్ల గ్రామంలో అక్టోబర్ 20న తెలంగాణ గీత కార్మిక సంఘాన్ని స్థాపించారన్నారు.ఈ సంఘం కార్మికుల హక్కుల కోసం సహకార సంఘాలు టిఎఫ్టీ లైసెన్సు వృత్తి రక్షణకై ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వృత్తి కార్మికుల రక్షణ పరికరాలు ఇవ్వడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బి.వెంకట్ గౌడ్, ప్ర ధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్, ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, డి.పందరి గౌడ్, టి.గంగాధర్ గౌడ్,సాయాగౌడ్‌పాల్గొన్నారు.

## తోటి కార్మికుడికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండలం ర్యాలపల్లి గ్రామానికి చెందిన వేముల మహేష్ వృత్తిరీత్యా మోటార్ వైండింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. కొద్దిరోజుల క్రితం మోటార్ వైండింగ్ చేస్తున్న క్రమంలో కరెంటు షాక్‌కు గురై కిందపడడంతో మెడ, నడుము బాగంలో తీవ్ర గాయాలు అవడంతో ఉపాధి కోల్పోయి ఇంటిదగ్గరే ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎలక్ట్రికల్ మోటర్ వైండింగ్ వర్కర్స్ జిల్లా యూనియన్ సభ్యులు ఆదివారం మహేష్‌కు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున మహేష్‌ను ఆదుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## కుల సంఘం అభివృద్ధికి కృషి చేస్తా



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** పద్మశాలి కుల సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పద్మశాలి సేవ సంఘం పెద్దపల్లి జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య అన్నారు. ఆదివారం హైదరాబాద్ ఎల్బీనగర్ లో దసరా మేళ, పద్మశాలి ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమంలో వలస నీలయ్య ను దసరా మేళా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలిల అభ్యున్నతి కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కామర్తకు మురళి, ప్రధాన కార్యదర్శి రామచంద్రావు, పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్, గ్యాజంగి లక్ష్మణ్,ల తోపాటు అధిక సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జిల్లా నాయకులు హాజరు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** హైదరాబాద్‌లోని బర్కత్ పురాలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య అధ్యక్షతన జరిగిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యవరగ సమావేశంకు జిల్లా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో సంఘ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో మున్నూరు కాపు సంఘం బలోపేతానికి సంబంధించిన పలు అంశాలను తెలియజేస్తూ రాష్ట్ర కార్యవర్గానికి జిల్లా నాయకులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు మిట్ట వెంకన్న, గడ్డల సురేష్, మణిగొండ వెంకటేష్, పొలంపల్లి గణపతి, మేకర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం /రామగిరి :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గర్రెపల్లి వెంకటేష్ అనే గీత కార్మికునికి ఆదివారం తీవ్ర గాయాలయ్యాయి. గీత వృత్తిలో భాగంగా ఈత చెట్టు పైకి ఎక్కి ఈత కల్లు దించే సమయంలో తాను ఎక్కిన నిచ్చెన జారిపడటంతో అదుపుతప్పి క్రింద పడిపోయాడు. దీంతో అతని నడుముతో పాటు ఎడమ చెయ్యికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. కాగా వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గర్రెపల్లి వెంకటేశంకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించాలని గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి నరసయ్య గౌడ సంఘం నాయకులు వెంగలి రాజయ్య, పొన్నం వెంకన్న, గుండారం గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా బాదినేని శేఖర్



**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆవరణలో ఆదివారం రోజున అన్ని గ్రామాల మున్నూరుకాపు సంఘం సభ్యులు ఆధ్వర్యంలో సంఘం మండల కమిటీ చేపట్టగా మండల అధ్యక్షులుగా బాదినేని శేఖర్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా జెగిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రామకిష్ట గంగాధర్, తాటి గంగాధర్, ప్రధాన కార్యదర్శి చుక్క జనార్దన్, కోశాధికారిగా సైండ్ల మల్లేశం, కార్యదర్శిలుగా గుర్నతం మల్లేశం, మ్యాడా మల్లేశం, కొల్లూరి ప్రభాకర్, సలహాదారులుగా మ్యాడ జనార్దన్, మెండు గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా చిర్నేని నరేష్ , సల్ల లక్ష్మణ్ పుదారి గణేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కులస్తులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం బంధువులందరికి అన్ని విధాలుగా ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం ఎంఎల్‌సి జీవన్ రెడ్డి మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయిన శేఖర్‌ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మసర్తి రమేష్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్‌రావు, ఏనుమట్ల శ్రీనివాస్, మడిపెల్లి శ్రీనివాస్, సైండ్ల శ్రీనివాస్, పురంశెట్టి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ఏనుమట్ల హరీష్, సల్ల రాములు, జెగిశెట్టి నర్సయ్య, చిర్నేని రవి, సందీప్, మహేష్, శ్రీనివాస్ మండలంలోని అన్ని గ్రామాల మున్నూరుకాపు సంఘ కులస్తులు పాల్గొన్నారు

## బిసి జాగృతి సేన మండల ప్రధాన కార్యదర్శి నియమాకం



**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామ నివాసి బీసి యువ నాయకులు బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు బీర్‌పూర్ తోట నరేంధర్ బీసి జాగృతి చెంది ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయిన గంగాధర్, పూర్ణచందర్‌కు నియమాకం పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బీసి ఐకమత్యం కొనసాగాలని 50శాతం బీసిల హక్కు రిజర్వేషన్లు సాధించుకోవాలని, బీసిలు తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న పరిస్థితుల్లో రాజ్యాధికారం , రాజకీయంగా ముందుండాలని తెలిపారు. వారి నియమాకానికి సహకరించిన బీసి జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్, తెలంగాణ రాష్ట్ర బీసి జాగృతి సేన ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్, ఉత్తర తెలంగాణ జోన్ పరిధి ఇంచార్జ్ జంగం సంతోష్, బీర్‌పూర్ మండల అధ్యక్షులు తోట నరేంధర్, బీసి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సభ్యత్వనమోదు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**మండలంలోని అన్ని గ్రామాలలో బీజేపి పార్టీలోకి యువకులు భారిగా చేరుతున్నారని కొత్తగా చేరిన వారికి ఆహ్వానం పలికామని అన్నారు. ఎస్టీమోర్చా మండల అద్యక్షులు సాయికిరణ్‌నాయక్ సభ్యత్వాన్ని నమోదు చేశారు.శనివారం రాష్ట్ర బీజేపి మోర్చా పిలుపుమేరకు భారిగా చేరికలు కల్పించారు.గణేష్‌నాయక్,లష్కర్‌నాయక్,రాజునాయక్,కుమార్ తదీతరులున్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు విద్యార్థిని ఎంపిక



**ప్రజాపక్షం/దండేపల్లి :**మందమర్రి మహాత్మ జ్యోతిబాపులూ బాలికల పాఠశాలలో చదువుతున్న దండేపల్లి మండల చింతపల్లి గ్రామానికి చెందిన గొర్ల మధుకర్ నీరజల కూతురు గొర్ల రిష్మిత రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ మంజుల, పిడి విశాల తెలిపారు. ఆదివారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన జోనల్ స్థాయి కరాటే పోటీల్లో అండర్ 17 విభాగంలో రిష్మిత ప్రతిభ కనబర్చినట్లు వారు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ప్రిన్సిపల్, పిడి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అకాల వర్షాలతో తడిసిన ధాన్యం

**ప్రజాపక్షం/కోటగిరి:**నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో ఆకాల వర్షానికి మండల కేంద్రంలోని పలుచోట్ల ఆరబెట్టిన వరి ధాన్యం తడిసిపోయింది. ఆదివారం తెల్లవారు జామున కురిసిన వర్షంతో పంట పొలాల్లో ఉన్న వరి ధాన్యం తడిసి పోయింది. దీనికితోడు మేఘాలు మబ్బులతో ఉండటంతో ఎక్కడ వర్షం పడుతుందోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని రైతన్నలు కోరుతున్నారు.

## సంఘ భవన నిర్మాణ పనులు ప్రారంభించాలి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాల పట్టణంలోని లింగంపేట 10వ వార్డు మాదిగ సంఘ సభ్యులు ఎంఎల్‌సి జీవన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ భవన నిర్మాణానికి గత పాలనలో పురపాలక సంఘం నుండి 3 లక్షల నిధులకు టెండర్ వేయించి ఇప్పటి వనరకు పనులు మొదలు పెట్టడం లేదని ఇకానైన చొరవ తీసుకుని పనులు ప్రారంభించేలా చూడాలని ఎంఎల్‌సి జీవన్‌రెడ్డికి కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించేలా కృషి చేస్తానని సంఘ సభ్యులకు తెలిపారు

## ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన యువకుడు మండల వ్యవసాయ శాఖ అధికారిగా ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు ఆ యువకున్ని సన్మానించారు. గ్రామానికి చెందిన కేస్త సత్యనారాయణ దంపతుల కుమారుడు కేస్త శివ కుమార్ డోంగ్లి మండల వ్యవసాయ శాఖ అధికారిగా(ఏవో) ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. దీంతో ఆదివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆ యువకుడిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ.. తమ గ్రామం నుంచి శివ కుమార్ ప్రభుత్వ ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. తను ఉద్యోగరీత్యా ఉన్నత స్థానాలను చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగ ప్రసాద్, సోసైటీ మాజీ ఛైర్మన్ చిక్కెల లక్ష్మణ్, అగ్గు భూమయ్య, మిద్దె చిన్నయ్య, జింక లింగం, శాల పోతన్న, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఉద్యోగికి తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ రూరల్ మండలంలోని చేగుర్తి గ్రామంలో విద్యుత్ షాక్‌తో ట్రాన్స్‌కో అసిస్టెంట్ లైన్‌మెన్ శ్రీకాంత్ తీవ్ర గాయాలపాలయ్యారు. ఆదివారం విద్యుత్ స్తంభంపై మరమ్మత్తు పనులు చేస్తుండగా కరెంటు షాక్‌కు గురికావడంతో శ్రీకాంత్ శరీరం కాలిపోయింది. స్థానికులు అప్రమత్తమై శ్రీకాంత్‌ను చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై నిరసన..



ప్రజాపక్షం/బీర్‌పూర్‌: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు బీర్‌పూర్ మండల కేంద్రంలో వానాకాలం రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని అన్ని రకాల సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రైతులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఆదివారం జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలుముల రమణ,నేరెళ్లసుమన్‌గౌడ్, నారపాక రమేష్, మెరుగురాజేశం,జక్కుల వెంకటేష్, సుశ్రీన్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## బావిలో పడి వృద్ధురాలు మృతి

ప్రజాపక్షం/ఇల్లందకుంటః ఇల్లందకుంట గ్రామ పంచాయతీ పరిధిలో జీవితంపై విరక్తి చెందిన కనుమల్ల భూమమ్మ (82) వృద్ధురాలు వ్యవసాయ బావిలో పడి మృతి చెందింది. పోలీసులు, బందువులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు రెండు సంవత్సరాల క్రితం జారిపడగా కుడి తొంటి విరగగా ఆపరేషన్ చేయించుకుంది. అతికినగాని నొప్పి తొంటి నొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది చనిపోవాలని నిర్ణయించుకుని రాత్రి సమయంలో ఇంట్లో నుంచి వెళ్లి ఇల్లందకుంట గ్రామం పక్కన గల వ్యవసాయ బావిలో పడి చనిపోయిందని కనుమల్ల సరోజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్ రాజకుమార్ తెలిపారు.

## రైతుల ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం..

ప్రజాపక్షం/తలమడుగుః తలమడుగు మండలం రూయ్యడి గ్రామంలో ఆదివారం రైతుల ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తెలంగాణ రైతులకు శుభవార్త చెప్పిందన్నారు.సోయాబీన్ పంట ఎకరానికి 6 క్వింటాల నుండి 10 క్వింటాల వరకు పెంచి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిడం అభినందనీయం ఈ సందర్భంగా రుయ్యాడి గ్రామపంచాయతీ వద్ద ముఖ్యమంత్రి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఇందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు లోక ప్రవీణ్డ్,రామ్ రెడ్డి,సురేస్‌రెడ్డి,పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన ఎంఎల్ఎ



ప్రజాపక్షం/గంగాధరః గంగాధర మండలంలోని గట్టుభూత్కూరు గ్రామంలో జరుగుతున్న రోడ్డు పనులను ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. పనులు జరుగుతున్న విధానాన్ని, నాణ్యత ప్రమాణాలను కాంట్రాక్టర్‌ని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు పనిలో నాణ్యతను పాటించాలని, తొందరగా రోడ్డు పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌ని ఆదేశించారు. అనంతరం గట్టుభూత్కూరు గ్రామానికి అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు పొత్తూరి సురేష్ తల్లి రాజేశ్వరి కొద్ది రోజుల క్రితం మరణించగా ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ రోమాల రమేష్, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు కంకణాల రాజగోపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొడ్డు మహేష్, రుద్ర మల్లేశం, నాయకులు రాజనర్సింగరావు, అట్ల శేఖర్‌రెడ్డి, గుండ మల్లేశం, పొత్తూరి వంశీ, రామంచ రాజు, సుంకె రామచంద్రం, రామంచ రాకేష్, కాంపెల్లి ప్రభాకర్, రాజు, శేఖర్, రమేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# మూసీ ప్రక్షాళన బదులు రైతులకు రుణమాఫీ చేయాలి

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి



ప్రజాపక్షం/నిజామాబాద్‌ప్రతినిధి : రుణమాఫీ ఇవ్వకుంటే కాంగ్రెసోళ్లను ఎక్కడికక్కడ నిలదీయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రుణమాఫీ, రైతుభరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు. రైతుభరోసా ఇవ్వకపోవడాన్నినిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మానిక్ భండార్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జీవన్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మానిక్‌భండార్‌లో నిరసనకు వేలాది మంది రైతులు తరలివచ్చారని, అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రైతులు తరలివస్తారన్నారు. రుణమాఫీ అందరికీ వర్తించే వరకు జిల్లాకు చెందిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డిలను ఎక్కడికక్కడే అడ్డుకోవాలన్నారు. రైతు రుణమాఫీ, రైతు బంధు ఇవ్వకుండా మూసి ప్రక్షాళనకు లక్షా 50 వేల కోట్లతో అభివృద్ధి చేయడం ఎంతవరకు సమంజసమని ఆ డబ్బుతో రైతులకు రుణమాఫీ రైతుబంధు వేయాలని డిమాండ్ చేశారు. రైతుబంధు వేసే వరకు కాంగ్రెస్ నాయకులను రోడ్ల మీద తిరగనివ్వొద్దని రుణమాఫీ వర్తింపజేసిన తర్వాతే తమ ఊళ్లలోకి రానియాలని రైతులకు పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్‌నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుంటి ఎల్లయ్య



ప్రజాపక్షం/చొప్పదండిః చొప్పదండి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుంటి ఎల్లయ్యను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వరుసగా ఐవదసారి అధ్యక్ష పదవికి ఏక్రగీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా ఆవుల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా మేడి మల్లేశం గౌడ్, నలుమాచు కాశీనాథం, సహాయ కార్యదర్శులుగా జాతరగొండ పర్వతాలు, మందల రాజిరెడ్డి, కోశాధికారి కటుకం మల్లికార్జున్, ముఖ్య సలహాదారులు కొల్లూరు ఆనందం, తొడుపునూరు లక్ష్మయ్య, మాదూరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా చేపూరి రాజు, ఎండి,రహీం, మునిగంటి శ్రీనివాస్, గోలిపెల్లి రాజేందర్, పొట్టల శ్రీనివాస్, జెట్టి మల్లేశం, ఎండి సులేమాన్, పెసరి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గుంటి ఎల్లయ్య మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో లారీ ఓనర్లు పాల్గొన్నారు.

# విలీన సభకు బయలుదేరిన ఐ.ఎఫ్.టి.యు నాయకులు..





ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ః హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు (టి.యు.సి.ఐ)లో (ఐ.ఎఫ్ .టి.యు) విలీన సభల్లో పాల్గొనడానికి నిర్మల్ జిల్లా నుండి ప్రత్యేక వాహనాలో బయలేరిన ఐఎఫ్టియు నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కే.రాజన్న మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రమవుతున్నదని ఆయా దేశాల ఆర్థిక సంక్షోభాల పర్యవాసనాల్లో శ్రమశక్తుల పైన తమ ప్రతాపాన్ని ప్రేరేపిస్తున్నాయని అన్నారు.అభివృద్ధి చెందిన చెందుతున్న దేశాల్లో సైతం పాలకవర్గాలు ప్రజలపై కార్మికులపై దోపిడీలు అణచివేతను పెంచుతున్నాయని ప్రాపంచికరణ ప్రైవేటు కర్ణల తర్వాత యజమానులు కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని కార్మికులను ఉద్యోగులను శాశ్వత ప్రాత్పాదికన కాకుండా కాంట్రాక్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియమించుకుంటున్నారని ఆయన తెలిపారు.కార్మిక వర్గం అభద్రత భావంతో కూటికోసం కోటి తిప్పలుగా మారిపోయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్సియు జిల్లా అధ్యక్షుడు ఏం.బక్కన్న జిల్లా కార్యదర్శి ఆర్ రామ లక్ష్మణ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న,జిల్లా కోశాధికారి ఎండిగపూర్,పి.ఓ.డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.లక్ష్మి,జిల్లా నాయకులు రేష్మ,గంగామణి, ఎస్. లక్ష్మి, విజ యలక్ష్మి ,కమల,ముత్తవ్వ,తదితరులున్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎంపి, ఎమ్మెల్యే

ప్రజాపక్షం/సుల్తానాబాద్‌ః నేడు సుల్తానాబాద్ ఎంపీడీఓ కాంప్లెక్స్ లో డిఆర్డిఏ,ఎస్ సి ఆర్ పి ఆధ్వర్యంలో స్వశక్తి మహిళలు నిర్వహించే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పెద్దపల్లి ఎంపీగడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించనున్నారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రారంభించే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాగా స్వాములు కావాలని పలువురు అధికారులు కోరారు.

## నర్సింహా స్వామి ఆలయంలో వేకువ జామున దొంగతనం..



ప్రజాపక్షం/బైంసా ః బైంసా పట్టణంలోని నర్సింహా స్వామి ఆలయంలో ఆదివారం రోజున వేకువ జామున దొంగతనం జరిగింది.ఆలయంలోకి ప్రవేశించిన దొంగలు స్వామి వారి గర్భగుడి ప్రవేశ మార్గానికి గల తాళాలను పగులగొట్టి లోనికి వెళ్లి చోరికి పాల్పడ్డారు.నర్సింహా స్వామికి అలంకరించిన 3.5 కిలోల వెండి మకర తోరణంతో పాటు 29 తులాల కిరీటాన్ని దొంగలు అపహరించుకుపోయారు.అంతే కాకుండా గర్భగుడి ముందర గల హుండిని కింది భాగం నుంచి పగులు గొట్టి భక్తులు సమర్పించిన నగదును ఎత్తుకెళ్లిపోయారు.ఉదయం 9గంటల ప్రాంతంలో సంబంధిత చోరి ఘటన వెలుగు చూసింది.ఘటన స్థలాన్ని బైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్,టౌన్ సీఐ గోపినాథ్ లు పరిశీలించారు.అనంతరం ఆలయ పూజారులు,నిర్వాహకులతో పోలీసులు మాట్లాడి చోరి ఘటన వివరాలు తెలుసుకున్నారు.

## గ్రామీణ ఉపాధిహామీ పథకం కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :నిర్మల్ జిల్లాలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సాంకేతిక సహాయకుల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక టీఎన్జీవో భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా వెల్మల ప్రభాకర్,అద్యక్షుడిగా కె.వి.రమణా గౌడ్,ప్రదాన కార్యదర్శిగా కె.వి రమణ,కోశాధికారిగా వి.సాయి చర ణ్,ఆర్ .రవి ,ప్రకాష్,ఉపాధ్యక్షుడిగా దత్తాది,బి.మాదురి,కార్యనిర్వాహక సభ్యుడిగా బి.ప్రశాంత్,రాజశేఖర్,వి.సురేష్,నారాయణ,సిహెచ్ పోసి ట్టి,ది నేష్,సొన్న పోపిట్టి,ఎల్,గంగాధర్,యోగెష్,గౌరవ సలహాదారులుగా ఏ.సంజీవ్ కుమార్,కే.రవీందర్, స్వరాజ్‌లను ఎన్నుకున్నారు .అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులను సన్మానించారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన మహిళ

ప్రజాపక్షం/నిజాంసాగర్‌ః మద్నూర్ మండలం కొడిచెర్ల గ్రామానికి చెందిన స్వరూప(34) అనే మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై నిజాంసాగర్ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం మద్నూర్ మండలంలోని కొడిచెర్ల గ్రామానికి చెందిన స్వరూప వివాహం గాంధారి మండలం ముదెల్లి గ్రామానికి చెందిన మొగులయ్యతో వివాహం జరుగగా వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఒక సం.రం క్రీతం మొగులయ్య మరణించగా ఆమెకు తుంకిపల్లికి చెందిన ఆటో డ్రైవర్‌తో పరిచయం కాగా గత మూడు సం.ల నుండి మహ్మద్‌నగర్ మండలకేంద్రంలోని ఓ అద్దె ఇంట్లో ఆటో డ్రైవర్‌తో ఆమె కలిసి సహజీవనం చేస్తూ కూలిపని చేస్తూ జీవనం కొనసాగిస్తుండగా ఉన్నపళంగా ఆమె ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. ఆమె మరణం అనుమానస్పద కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

హామీల అమలులో వైఫల్యం
కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా
బి.ఆర్.ఎస్ శ్రేణుల రాస్తారోకో ధర్నా

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీదరించు కుంటున్నారని 6 గ్యారంటీల అమలులో వైఫల్యం చెందిందని బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు ఆరోపిస్తూ రాస్తా రోకో ధర్నా నిర్వహించారు. ఆదివారం స్థానిక తెలం గాణ చౌరస్తా జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టిన అనంతరం పార్టీ శ్రేణులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అమా యక ప్రజల ఓట్లతో గద్దెనెక్కి ప్రస్తుతం గ్యారంటీల అమలు మరిచిపోయి పాలన కొనసాగిస్తున్నా రని,రెండు లక్షల రైతు రుణమాఫీ రాష్ట్ర వ్యాప్తంగా కనీసం 30 శాతం రైతులకు అందించిన దాఖలాలు లేవని ఆరోపించారు. మహిళలకు 2500 అందిస్తామని ప్రగల్బాలు పలికిన నాయకులు వాటిని గాలికి వదిలే సారని, విద్యార్థులకు లాప్టాప్ లు స్కూటీలు అందిస్తా మని ఆశ చూపి అటకెక్కించారని, ప్రస్తుతం అధికార దాహంతో ఇబ్బడి ముబ్బడిగా పాలనను కొనసాగిస్తున్నా రని అన్నారు. తులం బంగారం తుస్సుమనిపించారని, కెసిఆర్ హయాంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని అనేక హామీలను అమలు పరిచి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారని అన్నారు 9 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క వ్యక్తి ఇబ్బంది పడ్డ సందర్భం లేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 9 నెలల పాలనలో ప్రజ లందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నా రు. ఇచ్చిన వాగ్దానాలను మరిపించే విధంగా హైడ్రా పే రుతో హై డ్రామా సృష్టిస్తున్నారని మూసీ నది ప్రక్షాళన పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రా ష్ట్రం పూర్తిగా అంధకారంలోకి వెళ్లిపోయిందని ఆరోపించారు విద్యా ర్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం ప్ర శ్నిస్తే లాటి చార్జీలు చేసి పాలన చేపడుతున్నారని అ న్నారు. వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేయాలని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ధర్నా రాస్తారోకోలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పొన్నమనేని బాలాజీ రావు, పాల రామారా వు,బో యి ని రాజ మల్లయ్య,సింగిల్ విండో చైర్మన్ జూ పల్లి సం దీప్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివా స్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లప ల్లి మనోజ్ గౌడ్, గరిగంటి కుమార్ బాబు ,దీ కొండ భూమేష్ కుమార్, మొలుగూరి అంజయ్య గౌ డ్,సుర శ్యామ్, గందే మల్లికార్జున్, అనుమాలబాపూరా వు,సంపత్,వేయికండ్ల నరేందర్, కనకం శంకర్, లతోపాటు పెద్ద సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ప్రతి పేదవాడి కష్టాన్ని తన కష్టంగా భావిస్తూ ప్రజా పాలన కొనసాగిస్తున్నారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బాలసాని స్నిగ్ధ అనారోగ్యం పరిస్థితి తెలుసు కున్న ఎమ్మెల్యే చలించిపోయి హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుప త్రిలో చేరిన స్నిగ్ధ ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2,00,000/ రెండు లక్షల రూపాయలను వెంటనే మంజూరు చేయించి ఎల్.ఓ.సి చెక్కును స్నిగ్ధ కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ విడిఒ కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం /వేములవాడ టౌన్:** వేముల వాడ పట్టణానికి చెందిన రిటైర్డ్ వీడీఓ కోత్వాల్ రాములు గారు ఇటీవల మరణిం చగా, వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనో హర్ రెడ్డి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, పోతు అనిల్, మహేష్, పర్వేజ్, దిలీప్ తదితరులు.

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** ఈసంద ర్భంగా బీఆర్ఎస్వి నియోజకవర్గ నాయ కులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతు వేములవాడ పట్టణంలో ప్రైవేట్ పాఠశా లలు విద్యార్థులను స్పెషల్ క్లాస్ పేరుతో సాయంత్రం 7గంటల వరకు పాఠశాలలో ఉంచుతూ విద్యార్థులను మానసికంగా వేది స్తున్నారని, వారి పాఠశాల పేరు కోసం విద్యార్థులను 7గంటల వరకు చదివిస్తూ విద్యా వొత్తిడికి లోను చేస్తూ మానసికంగా వేదిస్తున్నారుని, సాయంత్రం 4.30గంటల తర్వాత విద్యార్థులు పాఠశాలలో ఉంటే ఆ పాఠశాల ముందు ధర్నాలకు దిగుతామని అన్నారు. వారి దృష్టిలో వున్నా ఒక ప్రైవేట్ పాఠశాలపై కలెక్టర్ గారికి ఫిర్యాదు చేస్తా మని విద్యార్థులకు విద్యా మరియు మౌలిక సదుపాయల విషయంలో ప్రైవేట్ పాఠ శాలు నిబంధనలు పాటించకపోతే ఆ పాఠ శాలముందుధర్నాలునిర్వహిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో తుమ్మల దిలీప్, పర్వేజ్, సందీప్, శివ, రఫీ, ఉమ ర్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతలపై చిన్నచూపా?

**ప్రజాపక్షం/గంగాధరః**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో లేనిపోని హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా ఏ ఒక్కటినీ పూర్తిగా అమలు చేయడం లేదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమంలో ఆయన గంగాధర అంబేద్కర్ చౌరస్తాలో రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా, రుణమాఫీ చేస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వేలాది మంది రుణమాఫీ కోసం అన్నదాతలు ఎదురుచూస్తూనే ఉన్నారన్నారు. రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకోవడం లేద న్నారు.

రైతు భరోసాను ఎత్తివేసేందుకు వ్యవసాయ శాఖ మంత్రి కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని, రైతులను మోసం చేస్తే ఊరుకోమని , రాబోయే కాలంలో కాంగ్రెస్ పాలనకు సరైన బుద్ధి చెప్తామన్నారు. ఈ సీజన్లో రైతు భరోసా ఇచ్చేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదన్నారు. ప్రభుత్వం మెడలు వంచి రైతు భరోసా ఇప్పిస్తా మని, రైతుల పక్షాన నిలబడి పోరాడుతామన్నారు. వెంటనే ఆంక్షలు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్త లున్నారు.

## అగ్ని ప్రమాదానికి ఏ ఒక్కరికి నష్టం జరగలేదు

డాక్టర్ గోపాల్ సింగ్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జన రల్ ఆసుపత్రిలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఏ ఒక్కరికి ఎలాంటి నష్టం వాటిల్లలేదని ఆసుపత్రి పర్యవేక్ష కులు డాక్టర్ గోపాల్ సింగ్ ఒక ప్రాకటనలో తెలి పారు.ఆసుపత్రిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన మొదటి అంతస్తులోని శానిటేషన్ విభాగంలో కొదిపాటి మంటలు అంటుకొని అగ్ని ప్రమాదం సంభవించిందని తెలి పారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు ప్రమాదం ఏర్పడిన తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేప ట్టామని తెలిపారు.స్వల్ప వ్యవధిలోనే అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పివేసారని,ఆసుపత్రిలోని రోగు లకు,ప్రజలకు ప్రమాదం వలన ఏర్పడిన పొగతో ఇబ్బం దులు కలగకుండా అగ్ని మాపక,రెవెన్యూ,వైద్య సిబ్బంది సమన్వయంతో వారిని ప్రత్యామ్నాయ గదుల్లోకి తరలించా మని తెలిపారు.ప్రమాదం సంభవించిన కేవలం రెండు గంటల వ్యవధిలోనే పరిస్థితిని మామూలు స్థితికి తీసుకు వచ్చి,విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం జరిగింద న్నారు.కాగా వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం ఏర్పడలే దని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆలయాలపై దాడులు,దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు

బోస్లే మోహన్‌రావు పటేల్



**ప్రజాపక్షం/బైంసా :**రాష్ట్రంలో ప్రభుత్వ పాలన వైఫల్యాల మూలంగా హిందూ ఆల యాలపై దాడులు,విగ్రహాల ధ్వంసాలు ,దొ ంగతనాలు నిత్యకృత్యంగా మారిపోతున్నా యని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోస్లే మోహన్‌రావు పాటిల్ ఆరోపించారు.ఆది వారం బైంసాలోని నర్సింహ స్వామి ఆల యంలో జరిగిన చోరీ ఘటనపై స్థానికంగా విలేకరులతో మాట్లాడారు.రోజు ఏదో ఒక చోట హిందూ ఆలయాల్లో వివిధ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.తరచూ ఘటనలు జరుగుతున్న వాటి నివా రణకు ప్రభుత్వం పాలన యంత్రాగం పకడ్బందీ చర్యలు చేపట్టకపోవడం మూలంగానే దుండ గుల దుశ్చర్యలు అధికమవుతున్నా యని,విమర్శించారు.కఠిన చర్యలు లేక పోవడం మూలంగానే దుండగులు అడ్డు,అదుపూ లేకుండా వ్యవహరిస్తు న్నారని దుయ్యబట్టారు.ప్రభుత్వం అధి కార యంత్రాంగం ఇకనైనా స్పందించి ఆలయాల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు కట్టు దిట్టంగా వ్యవహరించాలన్నారు.నర్సింహ స్వామి ఆల యంలో చోరీకి పాల్పడిన దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను చేపడుతామని వెల్లడించారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/గంగాధరః**గంగాధర మండలం చెర్లపల్లి (ఆర్) గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ యువజన సంఘం, మాదిగ కుల సంఘం నూతన కమిటీని ఆది వారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాదిగ కుల సంఘం అధ్యక్షునిగా గుడిసె తిరుపతి, అంబే ద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా బాలె కిషన్, ఉపాధ్య క్షులుగా మాంకాళి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా గుడిసె ముత్తయ్య, కోశాధికారిగా గంగాధర ముత్తయ్యను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోతామని, సంఘాన్ని బలోపేతం చేసేం దుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

తమ ఎన్నికకు సహ కరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్య క్రమంలో మల్యాల శంకర్, మాంకాళి లింగయ్య, మల్లయ్య, శంకర్, లచ్చయ్య, రాఘవ, నారాయణ, ఎల్లయ్య, రాజయ్య, దుర్గయ్య, గంగయ్య, రాజపోచయ్య తదితరులున్నారు.

## సరస్వతి శిశుమందిర్‌కు విరాళం

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**శ్రీ సరస్వతి విద్యాపీఠం ద్వారా నిర్వహిం పబడుతున్న శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల కరీంన గర్ ఇంటర్నేషనల్‌గా మార్పు చేయుటకు సంకల్పించింది. అందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన భవన నిర్మాణానికి పాఠశాల పూర్వ విద్యార్థి అమెరికాలో ఉంటున్న జొన్నల మాధ వీలత తన తల్లిదండ్రులైన జొన్నల హనుమంతరెడ్డి దంపతుల ద్వారా రూ. లక్ష చెక్కును విరాళంగా అందజేశారు. కార్యక్ర మంలో పాఠశాల అధ్యక్షుడు బలమూరి కరుణాకర్‌రావు, కార్య దర్శి కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తుల రమ ణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, సహ కార్యదర్శి కొండ గంగాధర్, తాటి రాజేశ్వర్‌రావు, శ్రీరామోజు రవి, ప్రధానోపాధ్యాయులు రాజమౌళి తదితరులున్నారు.

## దివంగత రాథోడ్ రమేష్ సేవలు మరువలేనివి..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ నియోజకవర్గం బీజేపీ నాయకుడు మాజీ ఎంపీ స్వర్గీయ రాథోడ్ రమేష్ 58వ జయంతి సందర్భంగా ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక తెలంగాణ చౌక్ లో బీజేపీ పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.అయన రాజకీయ ప్రారంభం మొదట జడ్పీటిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్,ఖానాపూర్ నియోజకవర్గం యమ్ఎ,ఆది లాబాద్ యమ్ పి గా ప్రజలకు సేవ చేసారని ఉమ్మడి జిల్లా లో ప్రజలు రమేష్ రాథోడ్ ని మరువలేరు అని ఖానాపూర్ నియోజ కవర్గంలో పట్టణం తో పాటు మండలంలో చేసిన సేవలు మరు వలేనివి అంటూ గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోష్,మండల అధ్యక్షుడుప్రకాశ్,పెంబి మండల అధ్యక్షడు ఐదు వెంకటేష్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల ఉపేందర్,పట్టణ కార్యదర్శి దాసరి శ్రీని వాస్,మండల ఉపాధ్యక్షుడు ఎనగందుల రవి,బీజేపీ సీనియర్ నాయకులు,పోద్దుటూరి గోపాల్ రెడ్డి,పిట్టల భూమన్న,నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఒపి గడువు పొడిగింపు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిఃన్యాయవాదుల సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీసింగ్ (సిఓపి) అప్లై చేసుకోవడానికిబార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 31 డిసెంబర్ 2024 వరకు గడువు పెంచారని సీని యర్ తెలంగాణ రాష్ట్రబార్‌కౌన్సిల్ మెంబర్ కసుగంటి ల క్ష్మ ణ్ కుమార్ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. ప్రతి న్యాయవాది 5 సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలనే నిబ ంధన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా విధించారని పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రా క్టీస్ చేస్తున్న ప్రతి న్యాయవాది 5 సంవ త్సరాలలో 5 వకాలత్‌లు రెన్యువల్ కోసం జత చేయాలనే నిబం ధన ఉన్నదని తెలిపారు. కానీ 1989 లోపు న్యాయవాదిగా ఎన్ రోల్‌మెంట్ చేసుకున్న వారు 5 వకాలత్ ఉంటే సబ్‌మిట్ చేయ వచ్చని పేర్కొన్నారు. లేని వారు సైతం రెన్యువల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీసింగ్ వల్ల రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చే స్తున్న న్యాయవాదులకు మేలు జరుగుతుందని పేర్కొ న్నారు.

# కోనో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి

### సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు



**ప్రజా పక్షం /వేములవాడ :** వేములవాడ పట్టణంలోని మొదటి బైపాస్ వద్ద సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు మాట్లాడుతూ వేములవాడ, సిరిసిల్లలో జిల్లా వ్యాప్తంగా కోనోకార్పస్ చెట్లను పూర్తి స్థాయిలో తొలగించాలని డిమాండ్ చేశారు. కోనోకార్పస్ వల్ల ప్రజాలకు శ్వాసకోస సంబంధించిన వ్యాధులు, అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రపంచ వ్యాప్తంగా అన్నిదేశాలు నిషేదించినప్పటికి గత ప్రభుత్వంలో కేసిఆర్ పుణ్యమా అని ప్రజాహానికరమైన చెట్లను హరితహారం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నాటారని, బడా కార్పొరేట్ హాస్పిటళ్లు వారి బందువులై అయి, చెట్ల వలన ప్రజలు అనారోగ్యం పాలైతే వారి నుండి డబ్బులు దండుకోవడానికా అని అన్నారు. భూమి సారాన్ని, భూమి లోపాల కేబుల్ వ్యవస్థలను, నీటి ఊటలను ధ్వంసం చేసే కోనోకార్పస్ చెట్లను వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గౌరవ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా వ్యాప్తంగా కోనోకార్పస్ చెట్లను తొలగించాలని కోరారు, ఈ సందర్బంగా ఆంధ్రప్రదేశ్ లో ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇకనైనా అధికారులు, ప్రభుత్వ పెద్దలు కోనోకార్పస్ చెట్ల తొలగింపు విషయమై ప్రత్యేక చొరవ తీసుకొని పూర్తిగా తొలగించి ప్రజల ప్రాణాలను, వాతావరణం విసతుల్యం కాకుండా చూడాలని అన్నారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమామాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరేపు క్రాంతి, గాజుల పోశెట్టి, డప్పు శ్రీను, కోరేపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా, ఆంక్షలు లేని రుణమాఫీ అమలు చేయాలి

### పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సాధారణ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ప్రజలకు ఇవ్వడం జరిగిందని, దాంట్లో భాగంగా రైతు భరోసా, 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రివర్యులు కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల కేంద్రాలలో రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకు, అలాగే ఆంక్షలు లేని రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమంలో భాగంగా, పెద్దపల్లి మండల కేంద్రంలో పెద్దపల్లిమాజీ ఎమ్మెల్యే , పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద రాజీవ్ రహదారిపై ధర్నా , రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా 15000 ఇస్తామని రైతులకు వాగ్దానం చేసి, రైతులను మోసపుచ్చి ఆరోజు ఓట్లు దండుకోవడం జరిగిందని,ఖరీఫ్ అయిపోయిన, రబీ కూడా అయిపోతుందని , రైతు భరోసా 15000 మాత్రం ఇవ్వకుండా, రైతులను మోసం చేసి వాయిదాలు పెడుతూ రైతులను నట్టేట ముంచి వాళ్లను అగమ్య గోచార పరిస్థితుల్లో నెట్టే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మా ఆడబిడ్డలకు ఇవ్వాల్సిన 2500 కానీ, విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కూటీలు కానీ, నిరుద్యోగ భృతి గాని, కౌలు రైతులకు, ఉపాధి హామీ కూలీలకు ఇవ్వాల్సిన డబ్బులు కానీ, కళ్యాణ్ లక్ష్మి & షాదీ ముబారక్ లబ్ధిదారులకు అదనంగా ఇవ్వాల్సిన తులం బంగారం కానీ, ఆరోజు ఇచ్చిన హామీలు ఈ ప్రభుత్వం వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏదైతే ఆనాడు వాగ్దానాలు చేశారో ఆ వాగ్దానాలు నెరవేర్చి, ప్రజలను ఎటువంటి ఇబ్బంది లేకుండా కాపాడవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.

కేవలం కుర్చీ కొరకే ఆ రోజు వాగ్దానాలు చేసి ప్రజలను మోసపుచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చారన్నారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనిస్తూ ఉన్నారని, రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చని పక్షంలో, తప్పకుండా ప్రజలు తగిన గుణపాఠం చెపుతారన్నారు. దాని కొరకు ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే స్పందించి, ప్రజలకు ఇవ్వాల్సినటువంటి ఏవైతే మీరు వాగ్దానాలు చేశారో, వాటిని నెరవేర్చాలని చెప్పి మేము బిఆర్ఎస్ పార్టీ పక్షాన & పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతాంగానికి భరోసా ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/ముత్తారం :** ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని సీఎం రేవంత్ రెడ్డి, పూటకో మాట మాట్లాడే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి పదవులకు రాజీనామా చేయాలని ముత్తారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఓడేడ్ గ్రామంలో వారు మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రైతులకు రెండు పంటలకు రైతు బంధు పథకం పెట్టుబడి కింద రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు మూడు పంటలకు ఎందుకు ఇవ్వరు అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు అబద్ధపు మాటలు ఏమయ్యాయి అని అప్పటి మాట్లాడిన మాటలు గుర్తుచేస్తూ కిషన్ రెడ్డి మాట్లాడారు. అలాగే తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలుపినవర్షాకాలంసీజన్ పంటకు రైతు భరోసా ఇవ్వలేం. అనడం చాలా విడ్డూరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెంటనే రైతులకు క్షమాపణ చెప్పి రాజీ నామా చేయాలని కేసీఆర్ ప్రవేశపెట్టినటువంటి అప్పటి రైతుబంధు పథకాన్ని ప్రారంభించినప్పటి ఏ సీజన్లోకూడా రైతు బంధు రైతు బీమా పథకం ఆపలేదు అని అన్నారు. ఇప్పటికైనా రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో ప్రభుత్వం కూలిపోక తప్పదని హెచ్చరించారు.

# ఎంఎల్ఏను కలిసిన నూతన ఎజిపి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు నూతనంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియామకమైన సీనియర్ న్యాయవాది దూడం ఆంజనేయులు ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే విజయ రమణా రావు కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, మాజీ జడ్పీటిసి మినుపాల స్వరూప ప్రకాశరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు వెగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, కాంగ్రెస్ నాయకులు కుమార్ కిషోర్, అమిరిశెట్టి తిరుపతిలకు ఏజిపి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంబిబిఎస్‌లో పేద విద్యార్థికి సీటు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన నిరుపేద దళిత విద్యార్థి సముద్రాల అజయ్ కుమార్ ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభను కనబరిచి మెడిసిన్‌లో సీటు సాధించాడు. ఈ విద్యార్ధి తల్లిదండ్రులు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం ద్వారక పేట గ్రామంలో కూలి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించేవారు. అయితే అజయ్ అమ్మమ్మ మెరుగు ఎల్లమ్మ, లింగయ్య స్వగ్రామమైన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో ఉంటూ ఒకటవ తరగతి నుండి పదో తరగతి వరకు మంథని ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్మీడియట్ హైదరాబాదులోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో విద్యను అభ్యసించారు. అజయ్ కుమార్ నీట్ పరీక్ష లో స్టేట్ ర్యాంకు 4656, ఆల్ ఇండియా ర్యాంకులో 220590 ఎస్సీ క్యాటగిరి ర్యాంకులో 14764 ర్యాంకు తో వనపర్తి, రామగుండం మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీట్ సాధించాడు. రామగుండం ప్రభుత్వ కాలేజ్ కోర్సు చదవనున్నాడు కానీ నిరుపద విద్యార్థికి సంవత్సరానికి 1 లక్ష పైగా ఖర్చవుతుందని మెడిసన్‌లో సీటు సాధించిన తన చదువుకు ఆర్థికభారంగా మారుతుందని సదరు విద్యార్థి అజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. దాతలు ఆర్థికంగా చేయూతనిచ్చి అదుకోవాలని మెడిసన్ సీటు సాధించిన విద్యార్థిని అజయ్ వేడుకుంటున్నారు. వివరాలకు ఈ సెల్ నెం 6309507471 సంప్రదించాలని కోరాడు.విద్యార్థిని సన్మానించిన మాజీ జెడ్పిటిసి...ఎంబిబిఎస్ లో సీటు సాధించిన నిరుపేద విద్యార్థి అయిన అజయ్ కుమార్ ని ఆదివారం మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థి అయినా అజయ్ కుమార్ ఎంబిబిఎస్ చదువు కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నాగరాజు, ప్రశాంత్,శ్రీపతి, సందీప్, అఖిల్,సిద్దు తోపాటు తదితరులున్నారు.

# గీత కార్మికుడికి గాయాలు

**ప్రజాపక్షం/చొప్పదండి:** ఈత చెట్టు నుంచి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామంలో చోటు చేసుకుంది. వెదురుగట్ట గ్రామానికి చెందిన మడ్డి లక్ష్మ య్య (58) గీత కార్మిక వృత్తి చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆదివారం సాయంత్రం కల్లు తీసేందుకు ఈత చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవాత్తు జారి గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో లక్ష్మ య్యకు నడుము విరగడంతో పాటు పలు గాయాలయ్యాయని సంఘం అధ్యక్షుడు పరశురాం గౌడ్ తెలిపారు. గాయపడిన లక్ష్మ య్యను కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆయనను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని సంఘం అధ్యక్షుడు పరశురాం గౌడ్ కోరారు.

# ఎంఎల్ఏను కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిని నూతనంగా నియమింపబడ్డ పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుపల ప్రకాష్ రావు, మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇరువురిని వివేక్ వెంకటస్వామి శాలువలతో ఘనంగా సత్కరించారు.

# రైతు భరోసా ఇవ్వకుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని బొంద పెడతాం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు భరోసా ఇవ్వకపోవడం కాకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ హెచ్చరించారు. శనివారం స్థానిక గాంధీ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ రైతులతో కలిసి ధర్నా రాస్తారోకో నిర్వహింఆచరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం టైర్లు కాల్చి నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ రైతు పక్షపాతి కాబట్టే ప్రతి రైతుకు రుణమాఫీ చేసి రైతుబంధు పేరుతీ ప్రతిరైతుకు సంవత్సరానికి పదివేల రూపాయలు అందించాలని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రైతు భరోసా ఇవ్వకుండా , రెండు లక్షల రుణమాఫీ చేయకుండా నానా కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని మండిపడ్డారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వర్షాకాలం రైతు భరోసా ఇచ్చేది లేదని చెప్పడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు లింగారావు , మనోహర్‌రావు, రైతులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బందుల సమస్య పరిష్కారం..



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీ ఇండ్ల వద్ద సి4,5,6,7 బ్లాక్ లకు సంబంధించిన ఇండ్లకు గత నాలుగు రోజుల నుండి త్రాగు నీరు రావడంలేదని కాలనీవాసులు శనివారం రోజున మున్సిపాలిటీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.దీనికి స్పందించిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,మున్సిపల్ కమిషనర్ తో కలిసి ఆదివారం రోజున డబుల్ బెడ్ రూమ్ కాలనీ ఇండ్ల వద్దకు వెళ్లి మిషన భగీరథ అధికారులతో మాట్లాడి పైప్లైన్ ద్వారా నీటిని విడుదల చేయించి కాలనీవాసుల యొక్క నీటి సమస్యను,పరిష్కరించారు.తధానంతరం కొమురాం భీం చౌరస్తా వద్ద ఉన్నటువంటి త్రాగునీటి భోరు పాడైపోవడంతో బోర్ మోటారుకు మరమ్మత్తులు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమురం భీం చౌరస్తా వద్ద ప్రధాన రహదారి మధ్యలో ఉన్నటువంటి త్రాగునీటి భోర్ మోటర్ మరమ్మత్తులు గురైన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్మరని,దానిని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ నీరు సప్లై చేసే సిబ్బంది ద్వారా బోరు మరమ్మత్తులు చేయించి నీటిని అందించమని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అమానుల్లా ఖాన్,మున్సిపాలిటీ నీటి సప్లై సిబ్బంది,నాయకులు నంది రామన్నా,కమలాకర్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ నాయకుల నిరసన

**ప్రజాపక్షం/రామగిరి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ఆచరణలో అమలు కానీ హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆరోపిస్తూ.. ఇప్పటికైన ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. కమాన్పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం బీఆర్ఎస్ నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. రైతులకు రుణమాఫీ పేరిట మోసం, మహిళలకు రూ.2500 పేరిట మోసం, ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి తులం బంగారం పేరిట మోసం, విద్యార్థులకు స్కూటీల పేరిట మోసం, వికలాంగులకు,వితంతువులకు, వృద్ధులకు, పించన్ పెంపు పేరిట మోసం, ఆటో డ్రైవర్లకు రూ.12 వేల పేరిట మోసం, రైతులకు పంటలు బోనస్ పేరిట మోసం, బతుకమ్మ పండుగకు చీరల పేరిట మోసం, రైతు బంధు పెంపు పేరిట మోసం, 2 లక్షల ఉద్యోగాలంటూ మోసం ఇలా చెప్పుకుంటూ పోతే.. కాంగ్రెస్ పార్టీ మోసాలకు కొదవే లేదంటూ బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను ఓట్ల కోసం, అధికారం కోసం పావుగా వాడుకున్నారే తప్పా,నిజాయితీగా, చిత్తశుద్ధిగా ఇచ్చిన హామీలను అమలు చేసే గురుతర బాధ్యతతో కాంగ్రెస్ పార్టీ లేదనే విషయం స్పష్టమవుతుందన్నారు. గ్యారెంటీల పేరిట వారంటీలేని పథకాలను ప్రచారం చేసి ప్రజలను తీవ్ర మోసానికి కాంగ్రెస్ పార్టీ గురి చేసిందన్నారు. రాబోయే కాలంలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు నీలం శ్రీనివాస్, పెండ్లి నారాయణ, కొయ్యడ రవి, ఎద్దు రాజయ్య, చొప్పరి శ్రీనివాస్, పొట్ల సతీష్లతో పాటు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు రోడ్డుపై ధర్నా..

**ప్రజాపక్షం/నెన్నెలః** వానకాలం ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఎగవేసిన కాంగ్రెస్ ప్రభుత్వతీరును నిరసిస్తూ ఆదివారం నెన్నెల మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి ఎన్నకిల్లో హామీ ఇచ్చి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. రైతుకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహిం, సింగిల్ విండో చైర్మన్ మేకల మల్లేష్, వైస్ చైర్మన్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు గడ్డం అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాంసాగర్, భీమరాజుల శ్రీనివాస్, లింగంపల్లి రాజశేఖర్, దుర్గం కృష్ణ స్వామి, సర్వర్, పాల్గొన్నారు.

### నెన్నెలలో

**ప్రజాపక్షం/నెన్నెల :** వానకాలం ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఎగవేసిన కాంగ్రెస్ ప్రభుత్వతీరును నిరసిస్తూ ఆదివారం నెన్నెల మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి ఎన్నకిల్లో హామీ ఇచ్చి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు.

రైతుకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహిం, సింగిల్ విండో చైర్మన్ మేకల మల్లేష్, వైస్ చైర్మన్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు గడ్డం అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాంసాగర్, భీమరాజుల శ్రీనివాస్, లింగంపల్లి రాజశేఖర్, దుర్గం కృష్ణ స్వామి, సర్వర్, పాల్గొన్నారు.

### ఎల్లారెడ్డిపేటలో

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రైతులకు ప్రభుత్వం డబ్బులు జమచేయడం లేదని అందుకు నిరసనగా రోడ్డుపై దర్నా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆదివారం బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ప్రభుత్వం రైతులపట్ల వివక్ష చూపుతుందని సింగిల్విండో అధ్యక్షులు గుండారపు కృష్ణరెడ్డి,తాజమాజి జడ్పీటీసీ చీటిలక్ష్మ ణ్‌రావు,అందెసుభాష్,వర్సకృష్ణహరి, శ్రీనివాస్‌రెడ్డి, గుండాడి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మండిపడ్డారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్



**ప్రజాపక్షం /వేములవాడ :** బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, ఆధ్వర్యంలో నియోజకవర్గ అన్ని మండల కేంద్రాల్లో ఆదివారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు. వర్షాకాలంలో రైతులకు రైతు భరోసా ఇస్తానని ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వ విధివిధానాలను వ్యతిరేకిస్తూ ధర్నాలో పాల్గొన్న నిరసన వ్యక్తం చేసిన మండల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు. కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కకముందు రైతులకు అనేక హామీలు ఇచ్చి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చినందుకు నిరసనగా ధర్నా. రైతు రుణమాఫీ చేసి ఆ డబ్బులు రైతుల ఖాతాలో వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను హరి గోస పెడుతున్న ప్రభుత్వం. తెలంగాణ రాక ముందు రైతులను ఎలా మోసం చేశారో ఇప్పుడు అలాగే ఉంది ఈ ప్రభుత్వం తీరు. రబీ ముగిసిన రైతు భరోసా ఇవ్వలేదు, ఖరీఫ్ సీజన్లో నైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, పట్టణ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, నరాల శేఖర్, జోగిని శంకర్, పాల్గొన్నారు.

## రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పడూ బాగుపడదు



**ప్రజాపక్షం/బిచ్కుందః** బిచ్కుంద మండలకేంద్రంలోని ఏకకాలంలో రైతు భరోసా, రైతు రుణ మాఫీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఆదివారం ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా రైతు భరోసా ఖరీఫ్‌లో గాని రబీలో గాని ఇంత వరకు చెల్లించకపోవడంతో బీఆర్ఎస్ నాయకత్వం ఆదేశానుసారం బిచ్కుంద మండల బీఆర్ఎస్ నాయకులు, రైతులు కార్యకర్తలు ప ఎద్ద మొత్తంలో పాల్గొని బిచ్కుంద బస్టాండు వద్ద ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్‌రావ్‌దేశాయి మాట్లాడుతూ వెంటనే ఏకకాలంలో ఖరీఫ్, రబీస రైతు భరోసా కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే రైతు రుణమాఫీ కూడా ఇప్పటి వరకు 40 శాతం మంది రైతులకు మాత్రమే అయ్యాయని, తక్షనం 2 లక్షల రుణమాఫీ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాజు శ్రీహరి, మాజీ ఏఎంసీ చైర్మెన్ మల్లికార్జున్‌పటేల్, బిచ్కుంద మాజీ వైస్ ఎంపీపీ రాజుపటేల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్, సీతారాంపల్లి మాజీ సర్పంచు గంగారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు హాజీ లక్ష్మ ణ్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణులు నిరసన



**ప్రజాపక్షం/తాండూర్:** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందజేస్తామన్న రైతు భరోసా నిధులు ఈ వర్షాకాల పంటకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ రైతు భరోసా ఎగవేత పై రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో తాండూర్ మండల కేంద్రంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకం ద్వారా రైతులకు ఒక ఎకరం పంటకు ఐదు వేల రూపాయల చొప్పన ఖరీఫ్, రబి రెండు సీజన్లకు కలిపి మొత్తం పది వేల రూపాయలు రాష్ట్రంలోని ప్రతీ రైతుకు పనిమితి లేకుండా ఎన్ని ఎరాలు ఉంటే అన్ని ఎకరాలకు నిధులను విడుదల చేయడం జరిగిందని అన్నారు.న కాని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం ఏర్పడితే 7500 చొప్పున రెండు పంటలకు సంబంధించిన ఒక ఎకరానికి పదిహేను వేల రూపాయలు రైతులకు ఇస్తామని చెప్పడం జరిగిందని కాని ఇప్పుడు రైతు భరోసాకు సంబంధించి ఒక కమిటిని నియమించడం జరిగిందని ఆ కమిటి పేరుతో ఇన్ని రోజులు కాలయాపన చేసి చివరకు ఈ సీజన్‌కు సంబంధించి రైతు భరోసా నిధులు ఇవ్వడం కుదరని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థపాలనకు నిదర్శనమని అన్నారు.రాష్ట్రంలోని ప్రతీ రైతుకు రైతు భరోసా నిధులు అందించాలని, లేని యెడల రైతాంగం తరపున బిఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వం తీరుపై ఎళ్లవేళలా పోరాడుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బు దత్తు మూర్తి, మాజీ ఎంపిపి పూసాల ప్రణయ్ కుమార్, మాజీ వైస్ ఎంపిపి దాగం నారాయణ, మాజీ ఎంపిటిపి మొగిలి శంకర్, దత్తాత్రేయ రావు, గట్టు సంతోష్‌కుమార్, పురుషోత్తం గౌడ్, జాడి పోశం, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి జాప్యం గుత్తాధిపత్యమే..!!

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** వేణుగోపాల స్వామి ఆలయనిర్మాణానికి గుత్తాధిపత్యమేకారణమని బీజేపి మండల కార్యదర్శి సందుపట్ల లక్ష్మారెడ్డి ఆలయ కమిటి చైర్మెన్ గడ్డంజితెందర్,వైస్ చైర్మెన్ వెంకటేశ్‌గౌడ్ లకు అవగాహన రాహిత్యంతో పనిచేస్తున్నారని విమర్శలు చేశారు.ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.స్థానిక నాయకుల గుత్తాధిపత్యం తో వ్యవహరిస్తూ,ఎలాంటి కనుసన్నల్లో నడుస్తున్నారో ప్రజలు గమనిస్తురని,ఐక్యత లేకనే గుడినిర్మాణ పనులు ఆగిపోతున్నాయని విమర్శలు గుప్పించారు.టీటిడి నాయకుల తీరును గమనించి ప్రకటన చేస్తున్నమని ఆయన పేర్కొన్నారు.అన్ని కుల సంఘాల సమావేశం నిర్వహించి ప్రజల సమక్షంలో గుడి నిర్మాణంపై దిశ నిర్దేశం చేయాలన్నారు.ఎల్లారెడ్డిపేట గ్రామ ప్రజలందరి సమక్షంలో చెప్పాలన్నారు.వ్యక్తిగతంగా వెళితే ఆలయ పునర్నిమాణం తీవ్రజాప్యం నెలకొంటుందన్నారు.శ్రద్ధ,భక్తితో పనిచేయాలని భారతీయ జనతాపార్టి తరపున డిమాండ్ చేస్తున్నమని వెల్లడించారు.ఇప్పటివరకు అవగాహన లోపంతో వ్యవహరించకుండా పనిచేయాలని లేదంటే తప్పుకోవాలని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.కార్యక్రమంలో పారిపల్లి సంజీవరెడ్డి,వంగ శ్రీకాంత్,మానుకరాజు యాదవ్,కిరణ్‌కుమార్ నాయక్,రాజెందర్‌రెడ్డి,అబ్దుల్‌మియా వెంట ఉన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు వి.డి.సి సభ్యులు ఘన సన్మానం..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామపంచాయతీ లో గల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నూతనంగా చేరినటువంటి ఉపాధ్యాయులని మస్కాపూర్ విడిసి సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్,ఉపాధ్యాయులు జాడి.శ్రీనివాస్,షేక్ ఇమ్రాన్,నూతన ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్,విడిసి సభ్యులు అద్వల శంకర్,స్వామి,ఎర్రన్న,లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేయాలి..

**ప్రజాపక్షం/నేరడిగొండః** నేరడిగొండ మండల కేంద్రంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,మాట్లాడుతూ ఖరీఫ్ పంటలు ముగిసి రబీ పంటల పనులు కొనసాగుతున్న తరుణంలో ఇప్పటికీ ప్రారంభం కానీ రైతు భరోసా నిధులు రైతులకు అందని ద్రాక్ష గానే మిగిలిందని అన్నారు.రబి పంటల కొనసాగుకు రైతుల వద్ద పెట్టుబడి లేక ప్రైవేట్ వ్యాపారులే దిక్కయ్యరని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు రైతు భరోస నిధులు విడుదల చేయాలని.డిమాండ్ చేశారురెండు లక్షల రుణమాఫీ కాని రైతులు రుణమాఫీ కోసం ఎదురుచేసే పరిస్థితి ఉందని,ఇప్పటికైనా రైతులకి ఆర్థిక భరోసా కల్పించే విధంగా రైతులు తీసుకున్న అప్పులకు రుణమాఫీ చేయాలని రబీ పంటల కైనా రైతు భరోస నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆయన తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తుంది

**ప్రజాపక్షం/కాసిపేట :** వానాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ చర్యకు నిరసనగా మండల కేంద్రాల్లో నిరసన చేపట్టాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారి కాసిపేట మండల కేంద్రంలోని కొండాపూర్ యాప వద్ద బెల్లంపల్లి మాజీ ఎంఎల్ఏ దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసిఆర్ ఎకరానికి 10 వేలు ఇస్తే మేము 15 వేలు ఇస్తామని రైతులను మోసం చేస్తూ అమలు కాని హామీలను ఇచ్చి అబద్ధపు మాటలతో గద్దెనెక్కినటువంటి రేవంత్ ర డ్డె ఈ రోజు రైతులను మోసం చేస్తున్నాడని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, జడ్పిటిసి పల్లె చంద్రయ్య, మంజులారెడ్డి, రాంచందర్, లక్ష్మి ,వేణు, తిరుపతి, రెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.